నగరంలో గ్రీన్ బెల్ట్ ప్రదేశాలను పరిశుభ్రపరచి సంరక్షించండి

జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : నగరంలో గల హైవే రోడ్లకు ఇరువైపులా, బి ఆర్ టి ఎస్ రోడ్ల నందు గల గ్రీన్ బెల్ట్ ప్రదేశాలలో ఆక్రమణలను తొలగించి, పరిశుభ్రపరచి సంరక్షణ కల్పించాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ జివిఎంసి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మద్దిలపాలెం నుండి ఎన్ఎడి కొత్త రోడ్ జంక్షన్, హనుమంతవాక జంక్షన్ నుండి అడవివరం ప్రాంతాలలో గ్రీన్ బెల్ట్ ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో గల హైవేలోని, బి ఆర్ టి ఎస్ రోడ్ల నందు గ్రీన్ బెల్ట్ ప్రదేశాలను నిత్యం పరిశుభ్రపరచాలని, తోపుడు బండ్లు, బడ్డీలు ఆక్రమణకు గురి కాకుండా సంరక్షణ కల్పించాలని అధికారులను ప్రధాన పట్టణ ప్రణాళిక అధికారిని, ప్రధాన ప్రజారోగ్య వైద్యదికారిని కమీషనర్ ఆదేశించారు. మద్దిలపాలెం నుండి ఎన్ఎడి వరకు ఉన్న గ్రీన్ బెల్ట్ ఏరియాలో ప్రస్తుతం ఉన్నబార్ బేరడ్ వైర్లను పూర్తిగా తొలగించి చైన్ లింక్డ్ మెస్ ను ఏర్పాటు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ వేణు గోపాల్ ను ఆదేశించారు.గ్రీన్ బెల్ట్ ఏరియాలో పారిశుధ్య నిర్వహణ సరిగా లేదని వ్యర్థాలు అధికంగా ఉన్నాయని ప్రతిరోజు గ్రీన్ బెల్ట్ ఏరియాలను శుభ్రపరచాలని అన్నారు. విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఆధునికరించిన బస్టాపుల యందు వాల్ పోస్టర్స్ అతికించి ఉండడం గమనించి, ఆ బోర్డులు అంటించిన వారిపై చర్యలు చేపట్టి జరిమానా విధించాలని ప్రధాన పట్టణ ప్రణాళిక అధికారి సురేష్ ను ఆదేశించారు. హనుమంతవాక నుండి అడవివరం జంక్షన్ వరకు ఉన్న గ్రీన్ బెల్ట్ ను అందమైన పూల మొక్కలు, పెద్ద చెట్లను వేయాలని డిడిహెచ్ దామోదరావు ను ఆదేశించారు. సింహాచలం ఘాట్ రోడ్డు ముందు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి సురేష్ కుమార్, జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజనీరు శ్యాంసన్ రాజు, వేణుగోపాల్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శాస్త్రి, రఘునాథరావు, జోనల్ కమిషనర్ ఆర్ వి జి కృష్ణ, కార్య నిర్వహణ ఇంజనీర్ సుధాకర్, ప్రసాద్ పాల్గొన్నారు.

భారీ వాహనాలను అనుమతించవద్దు : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - విశాఖ : జిల్లాలో ఉదయం 7 గంటల నుండి భారీ వాహనాలకు అనుమతి ఇవ్వకూడదని ఏఐఎస్ఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యు. నాగరాజు, ఎస్.శ్రీను విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని, వేగం వద్దు ప్రాణం ముద్దు అంటూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు రామా టాకీస్ కూడలి నుండి జీవీఎంసీ గాంధీ విగ్రహాలకు భారీ ఎత్తున అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు కూడా ట్రాఫిక్ నియమాలు పాటించి నిబంధన ప్రకారం ఆటోలో ఆరుగురు విద్యార్థులను మాత్రమే తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

మూడు రోజుల క్రితం భారీ వాహనాన్ని ఆటో ఢీకొట్టడంతో 8 మంది విద్యార్థులు ప్రమాదానికి గురవ్వడం విచారకరమని అన్నారు. ఆర్టీసీ బస్సులు కొరతతో విద్యార్థులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని విమర్శించారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు రాకపోకల సమయాలలో ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేసి మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ డ్రైవర్లు బస్టాప్ లలో బస్సులు ఆపడం లేదని, దీనివల్ల విద్యార్థులు పరిగెత్తి ఎక్కడంతో జారి పడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని అన్నారు. జిల్లా రవాణాశాఖ అధికారులు ప్రత్యేకమైన దృష్టి సారించి విద్యార్థులకు బస్సులు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు జీవన్, బన్ను, కిరణ్, శేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

భూసార పరీక్ష ఆవశ్యకతపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభం మండలం అనంతవరం పంచాయతీలో భూసార పరీక్షపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కే అప్పలస్వామి ప్రతి రైతు తన భూమి వ్యవసాయ శాఖ సిబ్బంది ద్వారా భూసార పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఇప్పటికే 500 మట్టి శాంపిల్స్ తీసుకోవడం జరిగిందని పరీక్షలు పూర్తయిన తర్వాత పరీక్ష ఫలితాలను ఒక కార్డు ద్వారా రైతులుకు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం భీమిలి సహా వ్యవసాయ సంచాలకులు బి విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు ఎరువులను విచక్షణ రహితంగా వాడకూడదని తగిన మోతాదులో మాత్రమే వాడాలని సూచించారు. విశాఖపట్నం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం ఆశాదేవి మాట్లాడుతూ రైతులు వ్యవసాయం చేసేటప్పుడు వ్యవసాయ శాఖ వారి సూచనలు తీసుకోవాలని పంటలకు ఎరువులు మందులు చెల్లేటప్పుడు స్థానిక విఏఏ వ్యవసాయ శాఖ అధికారుల సూచన మేరకు మందులు వాడాలని తెలియజేశారు. పట్టాదారు పాసుపుస్తకం ఉన్న రైతు వ్యవసాయ రుణాలు పై ఆసక్తి ఉన్నట్లయితే తమకు వివరాలు ఇచ్చినట్లయితే వారికి వ్యవసాయ రుణాలు ఇప్పిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్ సుబ్రహ్మణ్యం, మండల వ్యవసాయ అధికారి ఎంవీఎస్ చలం, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్, ఎంపీఈఓ శ్రీనివాస్, వార్డు మెంబర్ పార్వతి, రైతులు, మహిళా రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పరవాడ : విజయవాడలో ఈనెల 27, 28 తేదీలలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ కన్వీనర్ పి.మాణిక్యం పిలుపు నిచ్చారు. పరవాడ పరవాడ మరిడిమాంబ కళ్యాణ మండపంలో శనివారం మిడ్డే మిల్స్ కార్మికులు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘం నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆశా కార్యకర్తలకి కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని, పని ఒత్తిడి తగ్గించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మిడ్డే మీల్స్ కార్మికులకు కనీస వేతనం రూ.12వేలు ఇవ్వాలని, రాజకీయ వేధింపులు అరికట్టాలని, ప్రజా పంపిణీ వ్యవస్థని పటిష్టంగా అమలు చేయాలని, రేషన్ డిపోల ద్వారా కందిపప్పు పంపిణీ చేయాలని, యూనిఫామ్, ఐడెంటి కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయొద్దని, ఆహార భద్రత, విద్య, వైద్యం, రైతుల పంటకి గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చుక్క దేవుడమ్మ, చిట్టిశ్వరమ్మ, మొండి జ్యోతి, సన్యాసమ్మ, నూక రత్నం, రవణమ్మ, సన్యాసమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘాట్ రోడ్డులో కారు బోల్తా

డ్రైవర్‌తో సహా ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం దారకొండ పంచాయతీ ధర్మాపురం ఘాటీరోడ్డులో కారు అదుపు తప్పి లోయలో పడిపోయింది. గాలికొండ పంచాయితీలో సెల్ టవర్లు నిర్మిస్తున్న కార్మికులు శనివారం పని పూర్తి చేసుకొని దార కొండకు కారులో వస్తుండగా అదుపు తప్పి ధర్మాపురం ఘాటీలో కారు మూడు పల్టీలు కొట్టి లోయలో పడిపోయింది. ఆ సమయంలో కారులో ఏడుగురు ప్రయాణిస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశానికి దగ్గర్లో కొండలో కాఫీ పండ్లు కోస్తున్న రైతులు ప్రమాదాన్ని చూసి అక్కడకు చేరుకొని వారిని వెంటనే రోడ్డు మీదకు తీసుకువచ్చి దారకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తెలియపర్చారు. డాక్టర్ హిమబిందు అంబులెన్స్ పంపించి క్షతగాత్రులను దారకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చారు.డ్రైవర్ సాల్మాన్, పూరాఖాన్‌లకు లోపలి భాగంలో గాయాలయ్యాని వారికి ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్య సేవల కోసం చింతపల్లి కమ్యూనిటీ ఆసుపత్రికి

తరలిస్తున్నామని ఎవరికీ ప్రాణాపాయం లేదని డాక్టర్ హిమబిందు విలేకరులకు తెలిపారు.

నూకాంబికా దేవస్థానంలో కళ్యాణ మండపానికి శంకుస్థాపన

ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి బూడి, మంత్రి గుడివాడ, ఎంపి సత్యవతి

విశాలాంధ్ర - కశింకోట : కశింకోట గ్రామంలో వేలసిన శ్రీశ్రీ నూకంబిక అమ్మవారి ప్రాంగణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లి బాబు ఆధ్వర్యం లో నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపీ సత్యవతి చేతుల మీదగా శంకుస్థాపన చేశారు.. పూజా కార్యక్రమాలన్నీ రాష్ట్ర అర్చక ఎగ్జామినేర్ వేద పండితులు రేజేటి రామా చార్యులు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గంలో కశింకోట మండలానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక నిధులు మంజూరు చేసిందని తెలిపారు,, రానున్న రోజుల్లో ఈ మండలంలో మరికొన్ని కళ్యాణ మండపాలను నిర్మిస్తామని మీడియాకు వెల్లడించారు, ఎంపీ సత్యవతి మాట్లాడుతూ ,కశింకోట మండల అభివృద్ధికి రాష్ట్ర కేంద్ర నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రానున్న రోజుల్లో మండలం మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. జిల్లా అధికార ప్రతినిధి బాబు మాట్లాడుతూ పేద మధ్య తరగతి వర్గాల వారికి అనుకూలంగా ఉండే విధంగా ఈ కళ్యాణ మండపాలు నిర్మిస్తున్నామని అన్నారు. అమ్మవారి కృపతో అమ్మవారి దేవస్థానాన్ని మరింతగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీధర్ రాజు, మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి శ్రీనివాసరావు, సర్పంచ్ మంత్రి జయరజనీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కరక సోమినాయుడు, మండల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్ ప్రతిపాదనను తక్షణమే విరమించాలి : మరుపిళ్ళ పైడిరాజు

విశాలాంధ్ర- మధురవాడ : మధురవాడ పి.ఏ.సీ. యస్.సభ్యులు తిరస్కరించిన పెట్రోల్ బంకు ప్రతిపాదనను విరమించుకోవాలని, ఆ పనులను ఎట్టిపరిస్థితి లోనూ సహకార శాఖ అధికారులు చేపట్ట కూడదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశించిందని ఆ సంఘ పూర్వ ఉపాధ్యక్షులు మరుపిళ్ళ పైడిరాజు వెల్లడించారు. శనివారం సంఘం ఆవరణలో సభ్యులు సియ్యాద్రి పైడితల్లి, పోతిన ఎల్లమనాయుడు లతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధురవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పి.ఎ. సి.ఎస్)కి సర్వే నెం 159/5లో ఉన్న 0.48 సెంట్ల స్వంత స్థలంలో ఉన్న ఈ భవన సము దాయాన్ని కూల్చి పెట్రోల్, డీజిల్ బంక్ పెడతామని సెప్టెంబరు 21 న సభ్యులకు తెలియకుండా అధికారులు కొలతలు కొల వడంతో స్థానిక శాసన సభ్యులు ఎం శ్రీనివాసరావు దృష్టికి సంఘం సభ్యులు, అఖిలపక్ష నాయకులతో కలిసి తీసుకు వెళ్ళి గా వెంటనే ఆయన డిప్యూటీ రిజిస్ట్రార్‌ని పిలిచి తన నియోజకవర్గంలో తనకు తెలియకుండా ఇటువంటి అనాలోచిత నిర్ణయాలు చెయ్యవద్దని చెప్పి కవరింగ్ లెటర్ కూడా రాసి ఇచ్చినా, ఆ అధికారులు వినకుండా బంక్ కోసం డిపాజిట్ కట్టడంతో తాము ఆందోళనకు గురై తప్పనిసరి పరిస్థితిలలో సంఘం సభ్యులు నలుగురం కలిసి హైకోర్టును రిట్ నెం 29045/2023 ద్వారా తేదీ 4-11-23 న ఆశ్రయించడం జరిగిందని , పూర్వ పరాలు పరిశీలించిన మీదట హై కోర్టు సంఘం సభ్యులకు ఇష్టం లేకుండా ఇటువంటి ప్రయత్నాలు చెయ్యడం సహకారం శాఖ నిబంధనలులకు వ్యతిరేకమని హైకోర్టు న్యాయమూర్తి వి సుజాత సహకార శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ, జిల్లా సహకార అధికారి, డిప్యూటీ రిజిస్ట్రార్, పర్సన్ ఇంచార్జిలను ఆదేశిస్తూ తీర్పు నిచ్చారని తెలిపారు. సంఘం ఆస్తిని కాపాడడానికి తమతో పాటు వెన్నంటి ఉండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన స్థానిక శాసనసభ్యులు ఎం శ్రీనివాసరావు , వైసీపీ, టీడీపీ, జనసేన, సిపిఐ, సిపిఎం తదితర అఖిలపక్ష పార్టీల నాయకులకు సంఘం సభ్యులకు హృదయ పూర్వక కృతజ్ఞతలను ఈ సమావేసం ద్వారా తెలుపు తున్నామని ప్రకటించారు. కోర్టు ఆదేశాల ప్రకారం తమ సంఘ పాలకమండలి ఎన్నికలు సాధ్యమైనంత తొందరగా నిర్వహించాలని కోరారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా తోట వెంకటేష్

విశాలాంధ్ర - అచ్యుతాపురం : యలమంచిలి వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా మడుతూరు గ్రామ సచివాలయ కన్వీనర్ తోట వెంకటేష్ నియమితులయ్యారు. తోట వెంకటేష్‌కి మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పదవి రావడంతో పలువురు నాయకులు, అభిమానులు అభినందనలు తెలి పారు. ఈ సందర్భంగా తోట వెంకటేష్ శనివారం విలేక ర్లతో మాట్లా డుతూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడంతో గుర్తించి ఎమ్మెల్యే కన్నబాబురాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పదవి ప్రకటించారన్నారు. తనను డైరెక్టర్ గా నియమించినందుకు సీఎం జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు (కన్నబాబురాజు) కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ నెల 27వ తేదీన వరుణ జపం, హోమం : ఈఓ

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి ఆల యంలో లోక కల్యాణానికై ఈనెల 27వ తేదీ సాయంత్రం గం.5 ల నుండి 30వ తేదీ ఉదయం గం.10ల వరకు వరుణ జపం, హోమం జరుపనుననట్లు ఈఓ శ్రీనివాసమూర్తి ఓ ప్రకటణలో పేర్కొన్నారు. నాలుగు వేదాలు, ఋగ్, యజుర్, సామ, అథర్వణ వేద పండితులచే 8 కలశాల్లో ప్రజన్య, వరుణ దేవతలను ఆవాహన చేసి జపం జరుగుతుంది. జపం అనంతరం శివలింగానికి అభిషేకం నిర్వహించి. అనంతరం నాలుగు వేదపఠనంతో హెూమం నిర్వ హించటం జరుగుతుందనీ భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసా దాలను స్వీకరించాలని. శనివారం సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు ఈఓ కోరారు.

జాతీయ స్థాయి బ్లైండ్ క్రికెట్ పోటీలకు ఎంపికలు

విశాలాంధ్ర - సాగర్‌నగర్ : జీవీఎంసీ ఎనిమిదవ వార్డు పరిధి లోబీచ్ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ అందబాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులను వచ్చే ఏడాది జనవరిలో హుబ్లీలో జరుగునున్న జాతీయ స్థాయి బ్లైండ్ క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ తిరుమల ప్రసాద్ తెలిపారు నగరంలో ఏపీ బ్రాండ్ క్రికెట్ టీం ఎంపిక నిమిత్తం నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు రాజేశ్వరి చంద్రకళ సారిక. సుజాత. ఎంపిక య్యారన్నారు. ఇండియన్ బ్లైండ్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో నగేష్ ట్రోఫీ పేరిట ఈ పోటీలు జాతి స్థాయిలో నిర్వహిస్తారు అన్నారు. ప్రిన్సివల్ శ్రీనివాసరావు. నూర్జహాన్ రవికుమార్ సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

వైభవంగా నూకంభిక ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండలంలో ధర్మవరం అగ్రహారం గ్రామంలో నూకాంభిక అమ్మవారి ఆలయ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. శనివారం ఆలయ మూడవ వార్షికోత్సవ సందర్భంగా గ్రామంలోని భక్తులు బోనాలు సమర్పించారు. భక్తులందరూ ఒకసారిగా బోనాలతో గ్రామంలోని ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి ఇవ్వడం జరిగింది. అనంతరం అమ్మవారి దర్శనము చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కలిగట్ల రత్నం, గ్రామ పెద్దలు కలిగట్ల మాణిక్యం, వెదుర్ల బంగారి, సియ్యాదుల అచ్యుత్ కుమార్, సుంకర శ్రీను, బండి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి వెన్నెముక

అదనపు జిల్లా జడ్జి శ్రీవిద్య

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : స్థానిక దాడీ ఇంజినీరింగ్ ఇన్స్టిట్యూట్ జాతీయ రాజ్యాంగ దినోత్సవం-2023ని తన క్యాంపస్‌లో పూర్తి ఉత్సాహంతో ఉత్సాహంతో జరుపుకుంది. ఈ కార్యక్రమానికి జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎస్.శ్రీవిద్య, అదనపు సివిల్ సెషన్స్ జడ్జి .జి.గంగాధర్, ప్రిన్సివల్ సీనియర్ సివిల్ జూడ్, ప్రిన్సివల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి.పి.ప్రదీప తదితరులు పాల్గొన్నారు.తొలుత సభాపతి దాడి రత్నాకర్, ప్రిన్సిపల్ ఆర్.వైకుంటరావు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. మొట్టమొదట ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు మన రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని కొని యాడారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే దాని కంటెంట్‌లో అతిపెద్దదని అన్నారు. తదుపరి చైర్మన్ రత్నాకర్ సభను ఉద్దేశించి ప్రసంగించారు. భారతదేశ ప్రజాస్వామ్యాన్ని సజావుగా నడిపించే నియమాలు సూత్రాల సమితిని అభినందించారు. అనంతరం ప్రిన్సివల్ జూనియర్ సివిల్ జడ్జి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తల్లిదండ్రుల త్యాగాలను అర్థం చేసుకోవడం ద్వారా అర్థవంతమైన జీవితాన్ని గడపడానికి విద్యార్థులకు కొన్ని సూత్రాలను ప్రారంభించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు గంగరాజు, ప్రత్యేకించి రోడ్డు ప్రమాదాల గురించి విద్యార్థులకు వివిధ సమస్యలు, జాగ్రత్తల గురించి ప్రత్యక్ష ఉదాహరణలను ఉపదేశించారు. చివరగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ జడ్జి ఎస్.శ్రీవిద్య, మన రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని ఎత్తిచూపారు. మన దేశానికి వెన్నెముకగా నిలిచిన ప్రజాస్వామ్యం సాఫీగా పనిచేయడానికి అనేక మంది ప్రధానులను రూపొందించిన దాని ముసాయిదా రచయితలు. ఇంకా, పరిస్థితులకు అనుగుణంగా సామాజిక మార్పులను అర్థం చేసుకోవడం ద్వారా ఆచరణాత్మకంగా ముందుకు సాగాలని ఆమె విద్యార్థులకు సూచించారు. చివరగా, అతిథులను చైర్మన్ ప్రిన్సిపాల్ సన్మానించారు.

రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలి

విశాలాంధ్ర - మల్కాపురం : రాజ్యాంగాన్ని గురించి చిన్న వయసు నుండి తెలుసు కోవాలని, అంతా దానిని గౌర వించాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం మరియు రాజనీతి శాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడుతూ - ప్రజల హక్కులు, ప్రభుత్వ అధికారాల సమన్వయమే రాజ్యాంగం అనిబీ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ఎటువంటి సంబంధం ఉండాలో ఇది చెబుతుందని అన్నారు. దేశంలోని ప్రాథమిక హక్కులను గురించి, ఆదేశ సూత్రాలను గురించి, ప్రాథమిక విధులను గురించి ఆమె వివరంగా చర్చించారు. సదస్సులో గౌరవ అతిథిగా పాల్గొన్న సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయా దేవి భారత న్యాయవ్యవస్థ గురించి, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం గురించి చర్చించారు. జాతీయ సేవా పథకం యూనిట్-3 ప్రోగ్రాం అధికారి వి.అంజలీ దేవి ఎన్నికల వ్యవస్థ గురించి, రాజ్యాంగ ప్రవేశిక గురించి వివరించారు. అనంతరం విద్యార్థినులు అందరూ ప్రవేశికను పఠించారు. రాజ్యాంగ ఆదర్శాలను అమలు చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఇందులో భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీలోని విజేతలకు అంజలీదేవి బహుమతులను అందజేశారు.

తాటాకు ఇల్లు దగ్ధం

విశాలాంధ్ర - కే.కోటపాడు : ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో తాటాకు ఇల్లు అగ్నికి ఆహుతి అయిన సంఘటన మండలంలోని చౌడువాడ గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితురాలు . ఆమె ఇంటి చుట్టుపక్కల వాళ్ళు తెలిపిన వివరాల మేరకు గొంప కాంతమ్మ గ్రామంలో గవరపేట వెళ్లే మార్గంలో పాత హాస్టల్ ప్రక్కన తాటాకు ఇంటిలో నివాసముంటుంది. ఆమె తమ కుమార్తె ను చూడడానికి అడ్డూరు గ్రామం శుక్రవారం వెళ్ళగా రాత్రి ఈ ప్రమాదం జరిగిందన్నారు. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న రెండు ఫ్యాన్లు. గ్రైండర్. మిక్సీ. టీవీ. రెండు తులాల బంగారము. రెండు లక్షల రూపాయల నగదు తో పాటు భూమి పట్టాదారు పాసుపుస్తకం. గ్యాస్ పుస్తకము తోపాటు నిత్యవసర వస్తువులన్నీ అగ్నికి హాహుతి అయ్యాయన్నారు. ఎంపీపీ రెడ్డి జగన్మోహన్. జడ్పిటిసి ఈర్ల అనురాధ. వైస్ ఎంపీపీ . రంగలి సూర్యనారాయణ. ఎంపీటీసీ. ఏటుకూరి రాజేష్ బూడిద అయిన ఇంటిని పరిశీలించి బాధితురాలు కాంతమ్మను ఓదార్చారు. కాగా జడ్పిటిసి అనురాధ బాధితురాలకు 3000 రూపాయలు. ఎంపీటీసీ రాజేష్ 2000 వేల రూపాయలు. తన కల పట్టాలు 2000 రూపాయలు అందజేశారు.

అండర్ 14 నెట్ బాల్ పోటీలకు తనుశ్రీ ఎంపిక

విశాలాంధ్ర - భీమిలి : అండర్ 14 జాతీయ స్థాయి నెట్ బాల్ జట్టుకు ఎంపికైన సన్ స్కూల్ విద్యార్థిని స్థానిక సన్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న తనుశ్రీఅనే విద్యార్థిని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 19 నుండి 21 వరకు అండర్ 14,రాష్ట్రస్థాయిలో విజయ వాడ మెరీస్ స్టెల్లా కాలేజీ వేదికగా జరిగిన నెట్ బాల్ పోటీలలో సెలక్ట్ అయ్యింది. ఈ సందర్భంగా సన్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీ.కైతపల్లి శ్రీనివాస రావు గారు మాట్లాడుతూ జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలకు సెలెక్ట్ అయినందుకు అభినందనలు తెలియజేస్తూ 10000/-రూ. చెక్‌ను బహుమతిగా ఇచ్చారు. మరియు శిక్షణను ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు అరుణ్ కుమార్‌ని అభినందించారు.

ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డే : ఉప ముఖ్యమంత్రి బూడి

విశాలాంధ్ర - పెందుర్తి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తిరిగి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి రావాలని రాష్ట్ర ప్రజలందరూ ఎదురు చూస్తున్నారని ఉప ముఖ్య మంత్రి బూడి ముత్యాల నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ అద్వర్యంలో పెందుర్తి నియోజకవర్గంలో వేపగుంట ప్రాంతం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సామాజిక సాధికారిక బస్సు యాత్రను ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ వై వి సుబ్బారెడ్డి, మంత్రులు ముత్యాల నాయుడు, గుడివాడ అమర్నాథ్. అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు సత్యవతి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముత్యాల నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని తెలియ జేశారు. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తిరిగి అధికారంలోకి రావడం ఖాయ మన్నారు. అంతకు ముందు వేపగుంట కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువకులు భారీ మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో నర్సీపట్నం ఎమ్మెల్యే గణేష్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, కార్పోరేటర్ ముమ్మన దేముడు, పార్టీ నగర అధికార ప్రతినిధి యతిరాజుల నాగేశ్వర్రావు, మార్కెట్ కమిటి చైర్మన్ దేవిసాంబ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం పెందుర్తిలో ఉన్న పాలిటెక్నికల్ కళాశాల అదనపు భవనాన్ని మంత్రులు ప్రారంభించారు.

పరిశ్రమ వ్యర్థాల పైపులైను సముద్రంలోకి వేయద్దొంటూ మత్స్యకారులు ఆందోళన

విశాలాంధ్ర - పాయకరావుపేట : కాకినాడ జిల్లాలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల వర్థాలను పైపులైను ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో సముద్రంలోకి వదలడం కోసం చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలని మండలంలోని రాజవరం, శివారు గజపతినగరం గ్రామాల మత్స్యకారులు డిమాండ్ చేశారు. ఈమేరకు గ్రామ సమీపంలో ఆలయం వద్ద సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ ఇప్పటికే సముద్ర తీరం వెంట ఏర్పాటు చేసిన పరిశ్రమలతో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పరిశ్రమల వ్యర్థాలను సముద్రంలోకి వదలడం వలన మత్స్య సంపద నాశనం అవుతుందని తెలిపారు. సముద్రంలో మత్స్య సంపద తగ్గిపోగా ఉపాది కరువై మత్స్యకారులు వలస బాటలు పడుతున్నారని వాపోయారు. ఉన్న పరిశ్రమలు చాలదన్నట్లు ఎక్కడో ఉన్న పరిశ్రమల వ్యర్థాలు పైపులైను ద్వారా పాయకరావుపేట మండలంలో సముద్రంలో విడుదల చేయడం ఇక్కడ మత్స్యకారులను మోసం చేయడమేనని తెలిపారు. ఇతర జిల్లాలో పరిశ్రమల వ్యర్థాలు సముద్రంలోని విడుదల చేస్తుంటే అనకాపల్లి జిల్లా అధికారులు ఏం చేస్తున్నారని మత్స్యకారులు ప్రశ్నించారు. పైపులైను వేయడాన్ని నిలుపుదల చేయాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ భర్త గోసల రమణ, ఎంపిటిసి భర్త గోసల దేముడు, బొంది కాశీవిశ్వనాథ్, యజ్జల సత్యనారాయణ, ముత్తి జగదీష్, చోడిపిల్లి అన్నవరం, చోడిపిల్లి జగన్నాథం, వంకా రమణ, వంకా కృష్ణ, వంకా దేముడు, మహంకాళి, పల్లా శ్రీను, కోనాడ కాశీరావు, గోసల జగన్నాథం, చోడిపిల్లి రాజు, తుమ్మల జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి యువత స్వచ్ఛందగా ముందుకు రావాలి

విశాలాంధ్ర - తగరపువలస : రాష్ట్ర ప్రముఖ ఆధ్వర్యంలో గ్రామాలు ఎలా ఉన్నాయి.. మన గ్రామ వికాస్ రాష్ట్ర సమితి తరవున మనం గ్రామాల్ని ఎలా అభివృద్ధి చేయాలి, దానికి యువతి యువకులు గ్రామాలలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, మన గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేయాలో, ఎలా పరిశుభ్రతగా ఉంచుకోవాలో తెలియజేయడమే ఈ యొక్క గ్రామ వికాస రాష్ట్ర సమితి ముఖ్య ఉద్దేశం.. అందులో భాగంగా ఈరోజు భీమిని పట్నం మండలం బోడమెట్టపాలెం గ్రామంలో వెలసివున్న శ్రీ 'భువనేశ్వరి దేవి" ఆలయాన్ని సందర్శించి అక్కడ ఉన్న గోమాతలను పూజించిన అనంతరం గ్రామ వికాస రాష్ట్ర ప్రముఖ శ్రీ తిరుపతయ్య గారు మాట్లాడుతూ గోమాతలను మనం ఎలా పరిరక్షించుకోవాలి, గోవుల ద్వారా వచ్చే రసాయనాలతో మనం ఎలా వ్యవసాయం లాభసాటిగా చేయాలో తెలియజేశారు.. అనంతరం మజ్జిపేటలో గల శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి సేవ పీఠాన్ని సందర్శించారు... ఈ కార్యక్రమంలో గ్రామ వికాస సమితి రాష్ట్ర ప్రముఖు తిరుపతయ్య ,గ్రామ వికాస సమితి జిల్లా ప్రముఖు గాడు వెంకటప్పుడు గ్రామ వికాస సమితి సింగన్న బంధ ప్రముఖు శ్రీ సురాల వెంకట్రావు, శ్రీ గాడు వెంకట నారాయణ,వెంకటాపురం సర్పంచ్ శ్రీ కర్రి రమణ, శ్రీ మజ్జి వెంకట్రావు, పూసర్ల రాము తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం

మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు

విశాలాంధ్ర - నక్కపల్లి/యస్. రాయవరం : వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ నిర్వీర్యం అవుతున్నాయని టిడిపి సీనియర్ నాయకులు మాజీ మంత్రి చింత కాయల అయ్యన్నపాత్రుడు అన్నారు శనివారం అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం అడ్డు రోడ్డు సమీపంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వ వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతంలో పంచాయతీ వ్యవస్థ ఎంతో ముఖ్యమైందని అటువంటి వ్యవస్థ కు గౌరవం లేకుండా వాలంటీర్ వ్యవస్థను తీసుకు రావడంతో స్థానిక ప్రజాప్రతినిధులకు గౌరవం లేదని అన్నారు ఇటువంటి చర్యలు వల్ల గ్రామీణ అభివృద్ధి దెబ్బతింటుందని అన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని అన్నారు. సిఐడి వ్యవస్థ ఎంతో గొప్పదని అటువంటి వ్యవస్థను ముఖ్యమంత్రి సొంత ప్రయోజనం కోసం ఉపయోగిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, టిడిపి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నాడు నేడు అభివృద్ధి పనులను సద్వినియోగం చేసుకోండి

ఐసిడిఎస్ పాడేరు నియోజకవర్గ నోడల్ అధికారిని విజయ కుమారి

విశాలాంధ్ర - చింతపల్లి : మన అంగన్వాడి నాడు నేడు పేరిట అంగన్వాడీల అభివృద్ధి కమిటీ లకు జరుగుతున్న మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ పాడేరు నియోజకవర్గ నోడల్ అధికారిని కే విజయ కుమారి అన్నారు. స్థానిక ఐసిడిఎస్ సిడిపిఓ జివి రమణి ఆధ్వర్యంలో మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ శిక్షణా కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా చేసిన ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలకు సంబంధించి మన అంగన్వాడి నాడు నేడు ఫేజ్ బి ద్వారా నాలుగు కాంపోనెంట్స్ (టాయిలెట్స్, ఎలక్ట్రికల్, వాటర్, పెయింటింగ్ తదితర వసతులకు) కు సంబంధించి ఐసిడిఎస్ సొంత భవనాలతో పాటు అద్దె లేని భవనాల మరమ్మత్తు పనులకు నిధులు మంజూర య్యాయన్నారు. మండలంలో 84 భవనాలకు సంబంధించి మరమ్మత్తులకు ఈ నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ నిధులను తల్లుల కమిటీ ద్వారా ఖర్చు చేయవలసి ఉంటుం దన్నారు. తల్లుల కమిటీలో ముఖ్యంగా ఏడుగురు సభ్యులు ఉంటారన్నారు. వారిలో అంగన్వాడీ కార్యకర్త కన్వీనర్ గానూ, సెక్టార్ సూపర్వైజర్, ఆ పరిధిలోని పాఠశాల ప్రధానో పాధ్యాయుడు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో పాటు ఆ అంగన్వాడి కేంద్రంలో చదువుతున్న పిల్లల యొక్క తల్లులు ముగ్గురు ఈ కమిటీలు సభ్యులుగా ఉంటారన్నారు. వీరందరి ఆధ్వర్యంలోనే ఆ పనులకు సంబంధించి తీర్మానాలు చేయడం దగ్గరనుంచి పనులు పూర్తయ్యేంత వరకు చేపట్టవలసిన కార్య క్రమాలపై నిర్ణయాలు తీసుకోవడం జరుగు తుందని ఆమె తెలిపారు. అనంతరం ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఐసిడిఎస్ సూపర్వైజర్ ల పేరు మీద జాయింట్ అకౌంట్ ఓపెన్ చేసి ఏ ఏ పనులకు ఎంత నిధులు అవసరం అనే దానిపై తీర్మానాలు చేసుకుని తదను గుణంగా నిధులను పారదర్శకంగా ఖర్చు చేస్తూ పనులను నెల రోజులలో పూర్తి చేయవలసిన బాధ్యత కమిటీ సభ్యులపై ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు పనసల ప్రసాద్, బోడం నాయుడు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లోకేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు గౌహ రున్నీషా, విజయ కుమారి, సత్యవతి, అప్పల నరస, గౌరీ తదితరులతో పాటు అధిక సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు, అంగన్వాడీ చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

పర్యాటక పోటీలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : జాతీయ పర్యాటక పోటీలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పర్యాటక అధికారి, దాసు గరికిన తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. భారత పర్యాటక మంత్రిత్వ శాఖ గ్రామీణ పర్యాటకం, గ్రామీణ ప్రాంతాలలో బస విభాగం నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని ఆయన చెప్పారు. సంబంధిత రంగాల్లో అనుభవం, ఆసక్తిగల సంస్థలు వెబ్ సైట్ లో వివరాలకు సంప్రదించవచ్చు అని ఆయన తెలిపారు. ఉత్తమ గ్రామీణ హెరామ్ పోటీ 2023 గా పోటీలను నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. సామాజిక, మౌలిక సదుపాయాల అభివృద్ధిని పెంపొందించడానికి, పర్యాటక లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్ళుటపై దృష్టి పెట్టిందని అన్నారు. ఈ పోటీ దశ భారతదేశ గ్రామాల మధ్య పోటీతత్వం, గర్వాన్ని మరింతగా పెంచడానికి ప్రయత్నిస్తుందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పెంపొందించడానికి, పర్యాటకం ద్వారా సాంస్కృతిక, సహజ వారసత్వాన్ని కాపాడ టానికి నిబద్ధతతో గ్రామాలను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. గ్రామాల గుర్తింపు ఇతర గ్రామాల మధ్య ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి ఒక ఆదర్శప్రాయమైన నమూనాగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఏఏ రంగాల్లో- ఉత్తమ పర్యాటక గ్రామాలు - వారసత్వం, ఉత్తమ పర్యాటక గ్రామాలు వ్యవసాయ పర్యాటకం, ఉత్తమ పర్యాటక గ్రామాలు - బాధ్యతాయుతమైన పర్యాటకం, ఉత్తమ పర్యాటక గ్రామాలు - చైతన్యవంతమైన వైబ్రెంట్) గ్రామాలు ఉత్తమ పర్యాటక గ్రామాలు - అడ్వెంచర్ టూరిజం,క్రాఫ్ట్, ఉత్తమ పర్యాటక గ్రామాలు - కమ్యూనిటీ ఆధారిత పర్యాటకం, ఉత్తమ పర్యాటక గ్రామాలు వెల్నెస్, పోటీ ప్రధాన లక్ష్యాలు గ్రామీణ పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, గ్రామీణ జనాభా సాధికారతలో పురోగతి, ఆకర్షణ సామర్థ్యాన్ని పెంపొం దించడం, గ్రామీణ మార్పును ప్రోత్స హించడం, బహుళ-స్థాయి పాలన, సహ కారాలు, కమ్యూనిటీ భాగస్వామ్యం బలోపేతం చేయడం, అనుసంధానం, మౌలిక సదుపాయాలు, ఆర్థిక వనరులు అందుబాటు, పెట్టుబడిని పెంచడం, అభివృద్ధి, డిజిటలైజేషన్, కొత్త ఉత్ప త్తులను అభివృద్ధి చేయడం, విలువ ఆధారిత పెంపు, స్థిరమైన ఆహార వ్యవస్థలు పర్యాటకం మధ్య సంబంధాన్ని ప్రోత్సహించడం. సహజ మరి యు సాంస్కృతిక వనరుల పరిరక్షణను పెంచడం. వనరులను బాగా ఉపయోగించు కోవ డానికి, ఉద్గారాలను, వ్యర్థాలను తగ్గించడానికి స్థిరమైన పద్ధ తులను ప్రోత్సహించడం, జ్ఞానం, సామ ర్థ్యాలను మెరుగుపరచడం ప్రధాన లక్ష్యాలు అన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలోని వమ్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సోషల్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. దార్లపూడి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలు హక్కుల కోసం చేసిన పోరాటం పై వివరించారు.

రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం దోచేస్తుంది : కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు

విశాలాంధ్ర - పాయకరావుపేట : రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం దోచుకు తింటుందని కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ స్థాయి సమా వేశం పాయకరావుపేటలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బొడ్డు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ, ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ ఎవరి పాత్ర వారు పోషించడం లేదని విమ ర్శించారు. కాంగ్రెస్ పార్టీలో తక్కువ మంది సైన్యం ఉన్నప్పటికి వైసిపి, టిడిపిలను నిలదీసే సత్తా కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. ప్రజలు ఆదరించే దిశగా కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తుందని తెలిపారు. ప్రజలు దగ్గర డబ్బులు వసూలు చేసి కాలువ నిర్మాణాలు చేసే దుస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని విమర్శించారు. పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో పర్యటించి పార్టీ మండల అధ్యక్షుల నియామకం చేయనున్నట్లు బొడ్డు శ్రీనివాసరావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ జగతా శ్రీనివాస్ అధ్యక్షత వహించిన సమావేశంలో పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు గొంప గోవిందరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు, కొడాల కొండలరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం దారకొండ పంచాయితీ దారకొండ కాలనీలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా దారకొండ కాలనీ నుండి కొంగపాకల రోడ్డును కలుపుతూ గ్రావెల్ రోడ్డు పనులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దారకొండ సర్పంచ్ నడిగొట్ల రాజు మాట్లాడుతూ ఐదు లక్షల అంచనా వ్యయంతో ప్రారంభించడం జరిగిందన్నారు. ముందుగా ఈ పనులను సిపిఐ వార్డు మెంబర్ నరసమ్మ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు పిల్ల సత్యనారాయణ (బుజ్జి) పాల్గొన్నారు.

మేక్ మై ట్రిప్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు మైత్రి ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : మహిళా ఔత్సాహికత స్వావలంబనను మద్దతు చేసే లక్ష్యం కలిగిన చొరవలో భాగంగా నీతి ఆయోగ్ కింద ప్రోత్సహించబడిన విమెన్ ఎంట్రిప్రిన్యూర్ షిప్ ప్లాట్ ఫాం (డబ్ల్యూఈపీ) మేక్ మైట్రిప్ సహకారంతో "ప్రాజెక్ట్ మైత్రి" ఆరంభాన్ని ప్రకటించింది. ఔత్సాహికత, ఆర్థిక సాధికారత మరియు స్వాతంత్ర్యాలకు ఒక మార్గంగా వినియోగించబడని హెూమ్ స్టేస్ సామర్థ్యాన్ని వెలికితీసే ఈ విలక్షణమైన ప్రయత్నం దేశంలోని ఈశాన్య ప్రాంతంలో మహిళలు పై దృష్టి కేంద్రీకరించింది. ఇటానగర్ లో డోర్జి ఖండు రాష్ట్ర కన్వెన్షన్ సెంటర్లో 'ఎనేబ్లింగ్ విమెన్‌లెడ్ డెవలప్ మెంట్ ఇన్ అరుణాచల్' (అరుణాచల్ మహిళల నేతృత్వంలోని అభివృద్ధిని ప్రారంభించడం) శీర్షికతో ప్రారంభించబడిన ఈ కార్యక్రమానికి అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పిమ ఖండు హాజరై, లింగ సమతుల్యత ప్రగతికి రాష్ట్ర నిబద్ధతను తెలియచేసారు. ప్రాజెక్ట్ మైత్రి ఆధునిక ఆలోచనలు కలిగిన చొరవ అని దేశంలోని ఈశాన్య రాష్ట్రాల్లో హెూమ్ స్టే ఓనర్స్‌కు సాధికారత కల్పించి, ప్రేరేపించడానికి రూపొందించబడిందనీ మెక్ మై ట్రిప్ సహవ్యవస్థాపకులు రాజేష్ మాగో, తెలిపారు.

శ్రీప్రకాష్‌లో ఘనంగా ఎన్‌సీసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట : శ్రీప్రకాష్ విద్యాసంస్థలో 75వ ఎన్‌సిసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘ నంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిప్యూటి తహశీల్దార్ కె.నూకరాజు మాట్లాడుతూ ఎన్‌సిసి విద్యార్థులు క్రమశిక్షణకు మారు పేరుగా ఉండాలని, దేశానికి సేవ చేయాలనే బాధ్యత ఉండాలని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులు పిరమిడ్ ఆకృతితో చేసిన విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఓటు నమోదుపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - పాయకరావుపేట : రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఓటు నమోదుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని వైజంక్షన్ నుండి గౌతమ్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. 18ఏళ్లు దాటిన ప్రతీ ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని నినాదాలు చేశారు. ఫారం 6, 6ఎ, 7, 8, 8ఎ గురించి వివరించారు. ఈకార్యక్రమంలో సీఐ పి.అప్పలరాజు, డిప్యూటి తహశీల్దార్ కె.నూకరాజు, ఎస్సై జోగారావు, డిటి రాజేంద్రప్రసాద్, పలు పాఠశాలల విద్యార్థులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు చింతూరు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - చింతూరు : డిసెంబర్ నెలలో బీహార్ లో జరిగే 67 జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు చింతూరులో చదువుతున్న మధు చందన ఎంపికైంది. ఈ నెల 23 నుంచి 25 వరకు కర్నూల్ లో జరిగినటువంటి 67వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ లో చింతూరు కస్తూర్బా గాంధి విద్య కళాశాలలో చదువుతున్న గుత్తుల మధు చందన , యూ-17 విభాగం 81 కేటగిరిలో గోల్డ్ మెడల్ సాధించింది.

విక్షిత్ భరత్ సంకల్ప యాత్ర కార్యక్రమం

విశాలాంధ్ర - మారేడుమిల్లి : మారేడుమిల్లి స్థానిక సచివాలయం నందు శనివారం విక్షిత్ భరత్ సంకల్ప యాత్ర కార్య క్రమం ఎంపీడీఓ ఏవీరాకిశోర్ ఆధ్వర్యంలో నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అందించే పథకాలు వాటి బెంపిట్స్ గురించివివరించారు. లబ్ధిదారులు తో మాట్లాడించం జరిగింది. ప్రధానమంత్రి వీడియో మెస్సేజ్ లు ప్రదర్శించించారు . ఈ కార్యక్రమం లో సర్పంచ్ కొండా జాకబ్, జడ్పీటీసీ బాలాజీ బాబు, ఎంపీపీ సార్ల లలిత కుమారి, ఉపసర్పంచ్ బి వీరబాబు, పంచాయతీ సెక్రటరీ పి.విజయ్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జిమాడుగు మండల కేంద్రంలో దొంగల హల్ చల్

విశాలాంధ్ర - జి.మాడుగుల : మండల కేంద్రంలో స్థానిక మెయిన్ రోడ్ లో దొంగలు పడి నగదును సామాగ్రిని దొంగలు దోచుకు పోయారు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు జి మాడుగుల మండల కేంద్రంలో గల మెయిన్ రోడ్‌లో గల నివసిస్తున్న కిరణా షాప్ ఓనర్ తామరపల్లి బ్రహ్మాజీ తన భార్య లక్ష్మికి ఆరోగ్యం బాగోక పోవడంతో బుధవారం విశాఖపట్నం ఆసుపత్రికి వెళ్ళగా ఈ మూడు రోజుల్లో అర్ధరాత్రి బ్రహ్మాజీ మూసి ఉన్న తలుపులను పగలగొట్టి ఇంట్లో ఉన్న నగదును, షాపులో ఉన్న సామాగ్రిని దొంగలు దోచుకుపోయారు దీనిపై బ్రహ్మాజీ పోలీసులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు విచారణ చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మోసయ్యపేట సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి అమర్నాథ్

విశాలాంధ్ర - కశింకోట : మండలంలోని మోసయ్యపేట గ్రామ సర్పంచ్ మిస్క రమణ కుటుంబాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ శని వారం పరామర్శించారు. సర్పంచ్ మిస్క రమణ కుమారుడు గణేష్ శుక్రవారం మరణించారు. మంత్రి అమర్నాథ్ శనివారం మోసయ్యపేట వెళ్లి గణేష్ మృతదేహం వద్ద నివాళులర్పించారు. ఆ తర్వాత అతని కుటుంబ సభ్యులను ఓదార్చరు. భగవంతుడు గణేష్ ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని కోరుకున్నారు.

సత్య దేవుని దీక్ష మాల ధారణ

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో వెలసియున్న శ్రీ సీతా రామచంద్రస్వామి వారి ఆలయ సన్నిధిలో శని వారం అన్నవరం సత్యదేవునిదీక్ష మాలలు సమరసతాసేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలయ పూజారి పురుషోత్తమా చార్యులు దీక్ష దారులకు మాలలు వేయడం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం డివిజన్ చింతూరు సబ్ డివిజన్ మండలప్రచారక్ ఎం.శ్రీరామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ మండల అధ్యక్షుడుగా మద్దెల నానాజీ

విశాలంధ్ర - అచ్యుతాపురం : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) మండల అధ్యక్ష, కార్యదర్శిలుగా మద్దెల నానాజీ, కాకిలేటి సుభాషిని దేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . శనివారం యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షురాలు శ్రీ వాత్సవాయిని శ్రీలక్ష్మి మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటం చేయడంలో, అనేక మండలాల్లో హెచ్చు సంఖ్యలో యుటిఎఫ్ సభ్యత్వం కలిగి ఉందన్నారు. నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షులు మహిమారావు , ఉపాధ్యక్షులు మాత సూర్యలక్ష్మి, సలీం, కోశాధికారిగా ఎస్తేరు రాణి, సిపిఎస్ కన్వీనర్ గా అరుణ, మహిళ విభాగం కన్వీనర్‌గా పారిజాతం, ఆడిట్ కమిటీ సభ్యులుగా కొండబాబు, నీరజ , జిల్లా కౌన్సిలర్లగా కె మురళి, మారిశెట్టి వెంకట అప్పారావు, జాషువా, కళ్యాణ్ రావు, రేబాకరవి, రెయ్యి రవికుమార్, కార్యదర్శిగా రూప చంద్ర కుమారి, ఝూన్సీ, ఉష, లక్ష్మీ, ప్రసన్న, బళ్లారి గీత, కృష్ణవేణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర - రావికమతం : మండలంలో కవగుంట గ్రామంలో డ్రైనేజీ పనులను సర్పంచ్ దాసరి సూర్యకుమారి వరహాలు, సచివాలయ కన్వీనర్ దాసరి వరహాలు శనివారం ప్రారంభించారు. ఎన్నో ఏళ్ల నుంచి డ్రైనేజీ సమస్యతో బాధపడుతున్న కవగుంట గ్రామ ప్రజలకు నేటితో పీడ వీడ వదులుతుందని సర్పంచ్ గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ సమస్య తీవ్రతరంగా ఉన్న కారణంగా చోడవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆదేశాలతో స్థానిక జడ్పిటిసి తలారి రమణమ్మ ఆదిమూర్తి 3 లక్షల, జడ్పీ నిధులు, ఎంపీపీ పైలరాజు మండల పరిషత్ నిధులు 3 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. వీటిని రొబ్బా లోవరాజు ఇంటి దగ్గర నుంచి చీకురు వెంకటరమణ ఇంటి వరకు సుమారు 120 మీటర్లు పొడవు గల డ్రైను నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు.అలాగే దీనికి ముందు ఐదు లక్షల రూపాయలు జిజిఎంపి నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం కూడా చేపట్టడం జరిగిందన్నారు.అలాగే దీని కంటే ముందు గ్రామపంచాయతీ 15 ఫైనాన్స్ ఐదు లక్షల రూపాయలు నిధులతో ఇదివరకే ఒక డ్రైన్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు . శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, మండల పరిషత్ అధ్యక్షులు పైలరాజు, జెడ్పిటిసి తలారి రవణమ్మ ఆదిమూర్తి, సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవడం జరుగు తుందని అన్నారు. అదే విధంగా మా గ్రామ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, ఎంపీపీ పైలరాజు, జడ్పిటిసి తలారి రమణమ్మ ఆదిమూర్తి,కి మా గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియపరిచారు. అదే విధంగా మా గ్రామాభివృద్ధికి రానున్న రోజుల్లో మరింత సహాయపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ డైరెక్టర్ వెచ్చం చిన్న నాగరాజు, గ్రామ పెద్దలు రొబ్బాచిన కళ్యాణం దొర, రొబ్బా శ్రీనివాసరావు, పచ్చి కోర రాము, రాబ్బి దేవుళ్ళు, సమాల కళ్యాణం, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల ఇళ్ళు దగ్ధం చేసిన వారిపై విచారణ జరపాలి : బీజేపీ

విశాలాంధ్ర - చింతూరు : చింతూరు మండలంలోని చల్లతోగు గిరిజన గ్రామంలో పోడు భూములు సాగు చేసుకున్న గిరిజనుల ఇళ్లను కాల్చివేసి, వారిపై దాడులు చేసిన ఫారెస్ట్ అధికారులపై సమగ్ర విచారణ జరిపి అధికారులపై చర్యలు తీసుకోవాలని చింతూరులో బిజెపి ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా సాగు చేస్తున్న చల్లచోగు గ్రామంలో 27 కుటుంబాల ఇళ్లను కూల్చి, కాల్చివేసిన ఫారెస్ట్ అధికారులను సస్పెండ్ చేయాలని, అలాగే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై జిల్లా అధికారులు చొరవ తీసుకొని గిరిజనులకు పట్టాలివ్వాలని కోరారు. ఆర్వోఎఫ్ ఆర్ సర్వే రిపోర్ట్ ను బయటపెట్టి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో జామాయిల్ స్థానికులు పంట వేయగా ఆ బొమ్మలను అటవీ శాఖ వారు స్వాధీనం చేసుకున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో పోడు భూములపై పట్టాల కోసం ఉధృతం గా ఉద్యమాలు చేస్తామని పేర్కొన్నారు పట్టాల గురించి. బిజెపి కేంద్ర రాష్ట్ర కమిటీలకు తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి నోముల రామారావు, చింతూరు మండల కన్వీనర్ రమణారెడ్డి (చిట్టిబాబు) సవలం ముత్తయ్య, సొడి వెంకటరమణ, వెట్టి చంద్రయ్య, సవలం దుర్గ, మీడియం జోగ్గయ్య, రాయ వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి నాయకులు కృషి చేయాలి

వైసిపి సీనియర్ నాయకుడు రఘునాథ్

విశాలాంధ్ర - హుకుంపేట : వైకాపా పార్టీ రానున్న ఎన్నికల్లో ఘన విజ యం సాధించే లక్ష్యంతో నాయకులు పని చేయాలని అరకు నియోజకవర్గ సీనియర్ నాయకుడు రఘునాథ్ పేర్కొన్నారు. మండలంలో స్థానిక వైకాపా కార్యాలయం వద్ద మండలం లో సీనియర్ నాయకులుతో సమావే శం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలు 2024 సంవత్సరంలో వైకా పా పార్టీ విజయం సాధించి జగన్ మోహన్ రెడ్డి రెండో సారి ముఖ్య మంత్రి అవాలని ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు పై గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన చేయాలని పిలుపు ఇచ్చారు. నాయకులు వైసిపి గెలుపు కొరకు తీవ్ర స్థాయిలో కృషి చేయలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో మం డల నాయకులు జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నైని సత్తి బాబు, వెంకటరావు, పాత్రుడు, సత్యానందం తదితరు పాల్గొన్నారు.

నూతన విద్యా విధానం రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : నూతన విద్యా విధానం తీసుకురావడం వల్ల విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని, తక్షణమే నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలో జిల్లా కేంద్రమైన అనకాపల్లిలో శనివారం జరిగాయి. ముందుగా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి ఎన్టీఆర్ స్టేడియం వరకు దాదాపు 500 మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తూ విద్యార్థులంతా నూతన విద్యా విధానం రద్దు చేయాలని ,అనకాపల్లి కేంద్రంగా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని నినాదాలు ఇస్తూ స్థానిక ఎన్టీఆర్ స్టేడియం కు చేరుకున్నారు. స్టేడియంలో బహిరంగ సభ లో కేంద్ర కమిటీ సభ్యురాలు సిహెచ్ పావని మాట్లాడుతూ అధిక ఫీజుల భారం విద్యార్థులపై పడుతుందని, మాతృభాషకు దూరం అవుతున్నారని . డిగ్రీ విద్యా విధానం సెమిస్టర్ విధానం తీసుకుని వచ్చి పూర్తిగా డిగ్రీ విద్యకు విద్యార్థులు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని, మహిళల పట్ల లైంగికదారులు పెరిగిపోతున్నాయని ప్రభుత్వాలు ఊరకనే చూస్తూ ఉన్నాయి కానీ చట్టాలను పటిష్టం చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు శంకర్ రావు మాట్లాడుతూ. స్కూల్లో విలీనం పద్ధతిని దేశవ్యాప్తంగా అమలు చేయకపోయినా మన రాష్ట్రంలో మన రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానం వలన పేద విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని అధిక మంది విద్యార్థులు ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలకు తరలిపోతున్నారని అధిక ఫీజులు కట్టుకోలేక తల్లిదండ్రులు అవస్థలు పడుతున్నారని అన్నారు .ఇదేనా రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్య అందించడం అని చెప్పుకోవడం దుర్మార్గమని వాపోయారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ రమణ, జిల్లా ఉపాధ్యక్షులు గీతాకృష్ణ , డివైఎఫ్ఐ నాయకులు సిహెచ్ శివాజీ, బాలాజీ, రామేశ్వరరావు, ప్రసాదు, కార్తీక్, కేశవ, వెంకటేష్, బంగారుచిట్టి, అభి, వెంకటి, రమ్య, పూజిత, స్వరూప తదితర ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతే తెదేపా లక్ష్యం : మాజీ మంత్రి శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర - డుంబ్రిగుడ : వివిధ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుతోనే రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి ఉంటుందని మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం కించుమండ పంచాయతీ తెదేపా మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు ఆధ్వర్యాన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ గ్రామ గిరిజన మహిళలు పూలదండలు వేసి ఘన స్వాగతాన్ని పలికారు. అనంతరం ఇంటింటికెళ్లి మినీ మేని ఫెస్టోతో కరపత్రాలు పంచుతూ ప్రచారం జరిగింది. తెదేపా హయంలో గ్రామాల్లో సురక్షిత తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి రోడ్లు కల్పించామన్నారు. విభజిత రాష్ట్రానికి అప్పులు లేకుండా సుపరిపాలన అందింజన ఘనత చంద్రబాబుకే దక్కుతోందన్నారు. నాలుగున్నర ఏళ్ల వైకాపా పాలనలో ఆరాచకలే నిదర్శనంగా పేర్కొవచ్చన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని మరిచి వారి స్వప్రయోజనాలకు ప్రభుత్వం పని చేస్తోందన్నారు. నీతికి నిజాయతీకి మారు పేరు నిలిచిన చంద్రబాబు స్కిల్ డెవలప్మెంట్ కేసును బయట పడ్డారని చెప్పారు. తెదేపా అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరరావు మాట్లాడారు. తెదేపా అధికారంలో వస్తే ఆడ బిడ్డ నిధితో ఇంట్లో చదువు కున్న పిల్లలందరికి ఏడాదికి రూ.15వేలు చొప్పున చెల్లిస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సుతోపాటు, ఏడాదికి మూడు సిలిండర్లను పంపిణీకి తెదేపా మేనిఫెస్టోలో పొందుపరిచారు. చంద్రబాబును ముఖ్యమంత్రి చేసి గిరిజన అభివృద్ధికి తోడ్పాటునించుకుందామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరరావు అరకు పార్లమెంట్ ఎస్టీసెల్ ఉ ఉపాధ్యక్షుడు కే.సుబ్బారావు. మాజీ ఎంపీపీ దనేర్వావు అధ్యక్షుడు భాస్కరరావు మండల అధ్యక్షుడు టి.సుబ్బారావు పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిస్కారం

విశాలాంధ్ర - కె.కోటపాడు : ప్రజాన్యాయ పీఠం(లోక్ అదాలత్) ద్వారా కోర్టులోనూ, బయటా ఉన్న కేసులకు సత్వర పరిష్కార మార్గం చూపుతామని సీనియర్ సివిల్ జడ్జ్ కమ్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ(చోడవరం)చైర్ పర్సన్ ఎస్. అరుణశ్రీ అన్నారు. మండలంలోని కె.సంతపాలెం శివారు కవికొండల అగ్రహారం గ్రామంలో శనివారం మండల న్యాయ శాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ అర్హులైన వారికి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ద్వారా ఉచిత న్యాయంసలహాలు, సహాయం అందచేస్తామని అన్నారు. రాజ్యాంగ బద్ధమైన హక్కులు ఉన్నాయని, అలాగే హద్దులు కూడా ఉన్నాయన్న విషయాన్ని ప్రతీ పౌరుడు గుర్తించి బాధ్యతాయుతంగా మెలగాలని ఆమె అన్నారు. వివాద రహితంగా నిలిచిన ఆదర్శ గ్రామంకవికొండల అగ్రహారం పౌరులను అరుణశ్రీ కొనియాడారు. ఈ సదస్సులో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్.తాతారావు, ఉపతహశీల్దార్ డి. రమేష్ బాబు,ఎ.కోడూరు ఎస్.ఐ. బి.రామకృష్ణ, ఎ.ఎస్.ఐ.లు ఆర్.రాముడు వి.అప్పారావు, వి.అర్.ఒ. పావాడశివకృష్ణ, పౌరులు చల్లా సింహాద్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.

రంగబయులులో వికాసిత్ భారత్ సంకల్పయాత్ర

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు : మండలంలో గల మారుమూల రంగబయులు పంచాయతీ కేంద్రంలో వికాసిత్ భారత్ సంకల్పయాత్ర మండల వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి 2 శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకే వికాసిత్ భారత సంకల్ప యాత్రకార్యక్రమం మండలంలో ముమ్మారంగా నిర్వహిస్తున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛమైన ఎరువులు ఆవు పేడ గోమూత్రలతో సేంద్రియ ఎరువులు ఎలా తయారు చేయాలో పంట పొలాల్లో ఏ విధంగా ఉపయోగించాలో వాటిపై పంచాయతీ ప్రజలకు డ్రోన్ల సహాయం తో అవగాహన కల్పించారు. అలాగే డ్రోన్ పై పిచికరి ఎలా చేయాలో అవగాహన కల్పించారు సేంద్రియ ఎరువులు వాడటం వల్ల భూమి నాణ్యత పెంచి సారవంతం మైన పంటలు దిగుబడితో అధికలాభాలు పొందవచ్చని ఆమె ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది వెలుగు జిసిసి సిబ్బంది లతోపాటు వైసిపి నేతలు దేవా కళ్యాణ్ లక్ష్మణ్ సీతారాం గోపాల్ రాజు భీమన్న సుధారామ్ లతో గిరిజన రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు మధ్యలో నీటి గుంత... పట్టించుకోని యంత్రాంగం

విశాలాంధ్ర - ఆనందపురం : ఇదేదో చెరువులో నీటి గుంతలా కనిపిస్తుందా, అలాగైతే మీరు పొరపాటు పడినట్లే రోడ్డు మధ్యలో నీటి గుంత రవాణా దారులకు నిత్యం అవస్థలు. ఎమ్మెల్యేలు గానీ మంత్రులు గాని, అధికారులు గాని అదే రోడ్డుపై నిత్య ప్రయాణాలు చేసినప్పటికీ సమస్య ఉందని తెలిసి కూడా పరిష్కార మార్గాన్ని అన్వేషించలేకపోయారు, ఈ రోడ్డు విజయనగరంకు అనుసంధానంగా ఉంటుం. వివరాల్లోకెళ్తే మండలంలో చందక జంక్షన్ వద్ద రోడ్డు మధ్యలో నీటి గుంత ఏర్పడింది ఆనందపురం జంక్షన్ నుంచి బోని మార్గం చేరుకోవాలంటే ఈరోడ్డే ఆధారం వాహనాలు అనేక సంఖ్యలో తిరుగుతాయి అలాగే ఈ రోడ్డు పాడైపోయి గుంతలు ఏర్పడడం వల్ల ఇప్పటివరకు అనేకమైన ప్రమాదాలు జరిగిన కూడా ఇప్పటివరకు ఎటువంటి పరిష్కారం చేయలేక పోయారు. ఎన్నో సంవత్సరాల నుంచి రోడ్డుపై అదే స్థానంలో నీటి గుంతలు ఏర్పడినా కానీ రోడ్డును పట్టించుకునే నాథుడే కరువయ్యాడు అసలు ఇది ప్రభుత్వ వైఫల్యమా, నాయకులు నిర్లక్ష్యమా, అన్నట్లుగా సమస్య అందరికీ కనిపిస్తుంది ద్విచక్ర వాహనదారులైతే అనేకసార్లు ఈ గుంతల వలన ప్రమాదాలకు గురైనప్పటికీ కూడా ఈ చిన్నపాటి సమస్యను కూడా పరిష్కరించే నాథుడే లేడు. సుమారు చుట్టుపక్కల 30 గ్రామాల ప్రజలు రైతులు ఈ రహదారి మార్గం గుండా నిత్యం ప్రయాణాలు సాగిస్తుంటారు, ఇలాంటి చిన్న సమస్యల వలన ప్రమాదాలు జరిగినప్పుడు కూడా సంబంధిత అధికారులు మార్పు రాకపోవడం చాలా బాధాకరంగా ఉందని వాహన దారులు వాపోతున్నారు. సత్వరమే ఈ సమస్యను పరిష్కరించి రోడ్డును నిర్మించవలసిందిగా వాహనదారులు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

చెత్త లిఫ్ట్ కార్మికుల పోస్టులకు లక్షల్లో వసూళ్ళు

- కనీస వేతనం అమలు చెయ్యరా...
- తక్షణం 655 క్లాప్ వాహనాల కు పోస్టులు కాంట్రాక్టర్ రద్దు చేయాలి..
- వివి వామనరావు రావు డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : జీవీఎంసీ పరిధిలో 98 వార్డుల్లో క్లాప్ వాహనాల్లో చెత్తను ఎత్తి వేసే లిఫ్టర్ పోస్టుల నియామకాల్లో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని, కనీస వేతనాలు ఇవ్వకుండా, కార్మిక హక్కులను భంగం కలిగించేలా జీవీఎంసీ అధికారులు వ్యవహరిస్తున్నారని జీవీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (వైసీపీ అనుబంధం) అధ్యక్షులు వివి వామన రావు మండి పడ్డారు. శనివారం ఆయన యూనియన్ కార్యాలయంలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ జీవీఎంసీలో 655 మంది క్లాప్ వాహనాల్లో 66 రోజులపాటు పనిచేయడానికి టెండర్ పిలిచారని ఈ టెండర్ లో కార్మికులకు కనీస హక్కులు లేకుండా చేశారని మండిపడ్డారు. కాంట్రాక్టర్‌కు లబ్ధి చేకూర్చేలా అధికారులు వ్యవహ రిస్తున్నారన్నారు. 25 శాతం ఈ ఎండి లేకుండా, లెస్ కు వేసుకునే వారికి వెసులుబాటు కల్పించారని, రోజుకి ఒక కార్మికుడికి 450 రూపాయలు మాత్రమే వేతనం దక్కుతుందన్నారు. ప్రభుత్వమే కనీస వేతనాలు అమలు చేయకపోతే ప్రైవేట్ సంస్థలు ఎలా అమలు చేస్తాయని ప్రశ్నించారు. ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు కూడా వీరికి దక్కవు అన్నారు. చెత్తను లిఫ్ట్ చేసే ఈ 65 పోస్టులను అమ్ముకోవడానికి కొంత మంది అధికారులు, పాలకవర్గ సభ్యులు కుమ్మక్కై లక్షలాది రూపాయలు ముడుపులు దండుకుంటున్నారని ఆరోపించారు. చెత్తను శుభ్రం చేసే కార్మికులకు కనీసం సబ్బులు, కొబ్బరి నూనె కూడా అందించలేని పరిస్థితి ఈ టెండర్ లో ఉందన్నారు. ఇంజనీరింగ్ సివిల్ పనులకు వేసిన మాదిరేగా కాంట్రాక్ట్ టెండర్ విధానం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళారీ వ్యవస్థను అరికట్టడమే లక్ష్యంగా తెచ్చిన ఆప్కోస్ ఉంటుండగా మళ్లీ కాంట్రాక్టర్లు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్లు కూడా ఈ నియుకాల్లో అమలు జరగడం లేదని మండిపడ్డారు. ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం, బీసీ, మైనారిటీలకు 29 శాతం, మహిళలకు 50 శాతం ఈ పోస్టుల్లో అవకాశం కల్పించాలని నిబంధనలు ఉన్నాయని తెలిపారు. రిజర్వేషన్లు అమలు సాధన కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాలు కూడా ఆందోళన చేపట్టాలని పిలువు నిచ్చారు. వెంటనే ఈ టెండర్ విధానాన్ని రద్దు చేయాలని, లేదంటే న్యాయపోరాటం చేసి ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. 66 రోజుల తర్వాత వీరిని కొనసాగిస్తారా ? తొలగిస్తారా? అన్నది కూడా ఈ టెండర్‌లో లేదని, లక్షలు చెల్లించి ఈ పోస్టులు పొందిన వారి పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందన్నారు.

ఆసుపత్రి భవన నిర్మాణం పరిశీలన

విశాలాంధ్ర - రంపచోదవరం : డివిజన్ కేంద్రంలోని వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారిని సకాలంలో వైద్య సేవలు అందించే విధంగా నూతనముగా ఏర్పాటు చేయుచున్న ఆసుపత్రి భవనాన్ని సకాలంలో పూర్తి చేయాలని రంపచోదవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే సంబంధిత అధికారులను ఆదేశించారు, శనివారం ఏరియా ఆసుపత్రి దగ్గర నిర్మిస్తున్న నూతన ఆసుపత్రి భవనాన్ని ప్రాజెక్ట్ అధికారి సందర్శించడం జరిగింది,ఈ నూతన భవనం రోగులకు అందుబాటులో తీసుకొని వచ్చే విధంగా సకాలంలో పూర్తి చేసి ఆస్పత్రికి హ్యాండ్ వార్ చేయాలని ఆయన అన్నారు, అదేవిధంగా ఆసుపత్రికి వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి ఆయా వ్యాధులకు సంబంధించిన మందులు రోగులకు అందజేయాలని ఆయన అన్నారు, ఈ ఆసుపత్రికి ప్రతిరోజు సుమారు అవుట్ పేషెంట్లు ఎంతమంది వచ్చుచున్నది ప్రస్తుతము ఇన్ పేషెంట్లు ఎంతమంది ఉన్నది గర్భిణీ స్త్రీలు ఎంతమంది ఉన్నది ఆయన ఆరా తీశారు, ఈ ఆస్పత్రిలో ప్రతి నెల సుమారు ఎంతమంది కి డెలివరీ చేయుచున్నది అదేవిధంగా ప్రమాదకరమైన గర్భిణీ స్త్రీలు ఈ ఆస్పత్రిలో జాయిన్ అయిన వెంటనే మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు, ముసురుమిల్లి బాలుర ఆశ్రమ పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది, ఈ పాఠశాలలోని వివిధ తరగతులకు సంబంధించిన విద్యార్థులకు ఈ సంవత్సరం సిలబస్ సకాలంలో పూర్తి చేయాలని ఆయన అన్నారు, విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహార పదార్థాలు నిబంధన ప్రకారం ప్రతిరోజు అందించాలని ఆయన అన్నారు, విద్యార్థులకు ఎవరికైనా అనారోగ్యంగా ఉన్న ఎడల వెంటనే ఆసుపత్రికి తీసుకొని వెళ్లి వైద్యం చేయించాలని ఆయన అన్నారు, ఈ ఆశ్రమ పాఠశాలకు సంబంధించిన రిజిస్టర్లు పక్కాగా నిర్వహించాలని ఆయన అన్నారు, ఈ పాఠశాలలో విద్యార్థులు ఎంతమంది ఉన్నది, ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నది ఆయన ఆరా తీశారు, ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ లక్ష్మి, వైద్యాధికారులు ప్రేమ్ కుమార్, కిరణ్ దుర్గాప్రసాద్, సురేష్, కల్పన, ప్రసన్న కుమార్, ముసురుమిల్లి ఆశ్రమ పాఠశాల ప్రధానో పాధ్యాయులు కెఆర్‌పి కుమార్, వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వారపు సంతలో తూనికల కొలతల అధికారులు ఆకస్మికంగా తనిఖీలు

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు : మండల కేంద్రంలో శనివారం జరిగిన వారపు సంతలో అల్లూరి జిల్లా తూనికల కొలతల అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు, వారపు సంతలో కిరాణా దుకాణాల్లో ముద్ర కాబడిదానికి డిజిటల్ కాటాలను,ప్రామాణికం కానీ డిజిటల్ తూనికల్ కాటాలను వినియోగిస్తున్న వారిని కమీషన్ ఏజెంట్లను వ్యాపారస్తులకు ఐదు కేసులు నమోదు చేశామని వారు అన్నారు క్షుణ్ణంగా వినియోగదారులు తాము కొనుగోలు చేసిన వస్తువులను బరువును సరిగ్గా చూసుకొని తీసుకుని వెళ్లాలని వారు తెలిపారు రైతులు అమ్మకానికి తీసుకొచ్చిన వంట దినుసులను కాటలో తూనికలు చేసినప్పుడు ప్రమాణాలు పాటించి సరైన పద్ధతిలో తూనికాలు చేయించుకోవాలని రైతులకు సూచించారు ధర్మ కాటా కూడా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు అనంతరం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో తూనికలు కొలతలు మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు డిజిటల్ కా టాలలో తేడాలు గమనించిన తూనికల కొలతల అధికారులు వ్యాపరాస్తులపై కేసులు నమోదు చేశారు డిజిటల్ కాటాలను సరైన పద్ధతిలో వినియోగించి కొనుగోలుదారులకు మోసాలు చేసినట్లయితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపడతామని వారు అన్నారు అలాగే డిజిటల్ కాటాలలో తేడాలు గమనించి ఐదుగురిపై కేసులు నమోదు చేసి మరొకసారి తనిఖీలు నిర్వహించేటప్పుడు తేడాలు వస్తే కఠిన చర్యలు తప్పవని సంబంధించిన అధికారులు వ్యాపారస్తులకు సూచించారు. ఈ తనిఖీలలో విశాఖ జిల్లా సహాయ నియంత్రకులు పి.వి.డి అప్పలరాజు ఇన్స్పెక్టర్ భాస్కరరావు తూనికల కొలత సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలి

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : అర్హులైన ప్రతి ఒక్క గిరిజనులకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని కొర్రాయి పంచాయతీ సర్పంచ్ పి కొములు చెప్పారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో భాగంగా శనివారం కొర్రాయి పంచాయతీ పెద్ద అంజోడ గ్రామంలో హెచ్ పీ గ్యాస్ కనెక్షన్లు మంజూరు కొరకు అర్హులైన గిరిజనులతో ఆన్లైన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇండన్ గ్యాస్ కనెక్షన్ మంజూరు చేయడానికని పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల గిరిజనుల నుంచి ఆధార్ కార్డులతో ఆన్లైన్ చేశారు కానీ ఇప్పటివరకు ఎటువంటి ఉచిత గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయలేదన్నారు. దీంతో ఇప్పటికీ గిరిజనులు గ్యాస్ కనెక్షన్లు పొందకుండా కర్రల పొయ్యిల ద్వారానే వంటకాలు చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని చెప్పారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్నా మధ్యవర్తుల కారణంగా అర్హులైన గిరిజనులకు ఉచిత గ్యాస్ పథకాలు అందడం లేదని ,తక్షణమే దీనిపై ఉన్నత అధికారులు దృష్టి సారించి అర్హులైన ప్రతి ఒక్కరికి గ్యాస్ కలెక్షన్లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అరకు పంచాయతీ సర్పంచ్ జి శారద ,ఆ పంచాయతీ ఉప సర్పంచ్ వి జగన్నాథం, గ్రామస్తులు పాల్గొన్నారు.

గిరిజనులు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర - హుకుంపేట : మండలంలో గల సంతారి గ్రామంలో శనివారం గిరి జాగృతి అసోసియేషన్ ఆధ్వర్యంలో సామాజిక అవగాహ న సదస్సు నిర్వహించామని గిరిజా గృతి అధ్యక్షులు మోర సింహాచలం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. మద్యానికి, జూదానికి దురంగా ఉండి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. రాష్ట్ర ప్రభు త్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రజలకు నేరుగా అందుతుందా లేదా అనే విషయాన్ని గ్రామస్తులు అడిగి తెలుసుకున్నారు. మారుమూల ప్రాంతంలో ప్రతి గిరిజన విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత చదు వుల పై అభ్యసించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజాగృ తి ప్రతినిధులు టి శ్యాంసుందర్, కే భూషణం, ఎం.నూకరాజు, బి.ప్రేమ్ కుమార్, గ్రామస్తులు ఏస్ మహేష్, సత్యనారాయణ, నాగేశ్వ రరావు, కార్తీక్ రాజు, భూదేవి, లక్ష్మీ, అమ్మి, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో కాఫీ స్టాల్ ప్రారంభించిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : కలెక్టరేట్ సిబ్బందికి అందుబాటులో కాఫీ, జీసీసీ ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చినందున ఈ అవకాశాన్ని కలెక్టరేట్ సిబ్బంది సద్వినియోగం చేసుకొని సమయం ఆదా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. శనివారం కలెక్టరేట్ మేడపై జీసీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాఫీ స్టాల్ ను ప్రారంబించిన కలెక్టర్ మాటాడుతూ, పని ఒత్తిడితో సతమతమయ్యే సిబ్బందికి కాఫీ మంచి రిలీఫ్ ఇస్తుందని, ఆ సమయంలో బయటకు దూరంగా వెళ్ళకుండా అందుబాటులోనే కాఫీ లభించటం వల్ల వారికి సమయం ఆదా అవటంతో పాటు వ్యయ ప్రయాసల నుండి విముక్తి లభిస్తుందని అన్నారు. అదేవిధంగా జీసీసీ ఉత్పత్తులు కూడా అందుబాటు ధరలో ఈ స్టాల్ లో లభిస్తున్నందున ప్రత్యేకంగా మార్కెట్ కు వెళ్ళాల్సిన అవసరం లేకుండా కార్యాలయం నుండి ఇంటికి వెళ్ళే సమయంలో తీసుకోవటం వల్ల సమయాన్ని సద్వినియోగం చేసుకో వచ్చన్నారు. ఈ సందర్భంగా జీసీసీ ఉత్పత్తులపై ఆరా తీసిన కలెక్టర్... రైతులు తమ కాఫీ పంటను జీసీసీకి అమ్మటం ద్వారా లబ్ది పొందాలని విజ్ఞప్తి చేసారు. దళారులను నమ్మి మోసపోవద్దని, ఐటిడిఏ ఆధ్వర్యంలో జీసీసీ మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, కాఫీ లైజన్ వర్కర్లు రైతులకు అందుబాటులో సేవలు అందిస్తారని, అనుమానాలను కాఫీ లైజన్ వర్కర్లతో జీసీసీ సిబ్బందితో చర్చించి రైతులు లాభ పదాలని సూచించారు. కాఫీ కొనుగోలుకు రైతులకు అవసరమైన ఫోన్ నంబర్లను విస్తృత ప్రచారం గావించాలని జీసీసీ ఎండి సింహాచలం ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి. అంబేద్కర్, కేఆర్ఆర్సి ప్రత్యేక ఉప కలెక్టర్ పి. మురళీకృష్ణ, రెవెన్యూ అసోషియేసన్ ప్రతినిధి తహసిల్దార్ చిన్ని కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని సర్పంచి అర్జున్ అన్నారు. వారి కొర్ గ్రామంలో ఎస్సై సంతోష్ కుమార్ చేతుల ప్రకారం పోలీసు మహేశ్వరి ఆయన మీదుగా ఆ గ్రామ యువతకు వాలీబాల్ కిట్లను శనివారం ప్రకటించారు. గిరియువత క్రీడల్లో రాణించాలనే ఆకాంక్షతో క్రీడలను పోలీసు శాఖ ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఉన్నత చదువులతోపాటు క్రీడల్లో యువత రాణించి దేశానికి పేరు తీసుకురావాలని యన కోరరాదు. ఉప సర్పంచి గులాబి, వైకాపా నాయకులు బాలరాజు, గిరి యువత ఉన్నారు.

మాజీ సైనికుడిని పరామర్శించిన పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర - పద్మనాభం : భీమిలి నియోజకవర్గం పద్మనాభం మండలం రేవిడి పంచాయతీలో ప్రభుత్వ భూమి కబ్జా పై ప్రశ్నించినందుకు అధికార వైఎస్ఆర్సీపీ నేతలచే కత్తులతో హత్యాయత్నంలో గాయపడి, కోలుకున్న మాజీ సైనికుడు మోపాడు ఆదినారాయణను జనసేన పార్టీ భీమిలి నియోజక వర్గ ఇంచార్జి డా. సందీప్ పంచకర్ల జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ వద్దకు తీసుకువెళ్లారు. పవన్ కళ్యాణ్ మాజీ సైనికుడు ఆది నారా యణను దాడి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. జనసేన పార్టీ ఎల్లప్పుడూ మాజీ సైనికులకు రక్షణగా, వారి హక్కులకు అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్ర రావు, కృష్ణయ్య, శ్రీను బాబు, రవి పాల్గొన్నారు.

సెల్ టవర్ల నిర్మాణం చేపట్టారు.... సంకేతాలు ఇవ్వడం మరిచారు

విశాలాంధ్ర - చింతపల్లి : మండలంలోని మారుమూల బలపం పంచాయతీ పరిధిలోని కోరుకొండ, కుడుముల గ్రామాలలో ఎయిర్టెల్ సెల్ టవర్లు నిర్మాణం చేపట్టి ఐదు నెలలు కావస్తున్నా నేటికీ సెల్ సంకేతాలు ఇవ్వకపోవడంతో ఆ పంచాయతీ ప్రజలు సమాచార వ్యవస్థకు దూరంగా ఉండవలసిన పరిస్థితి నెలకొంది. ఈ రెండు సెల్ టవర్లకు సంకేతాలు (సిగ్నల్) అందుబాటులోకి వస్తే ఆ పంచాయతీలోని సుమారు 28 గ్రాము లకు సమాచార వ్యవస్థ అందుబాటులోకి వచ్చి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేరువ అయ్యేందుకు దోహదపడుతుందని ఆ పంచాయతీ పరిధిలోని గ్రామ వాలంటీర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎయిర్టెల్ సెల్ టవర్ ల అధికారులు చర్యలు తీసుకొని సెల్ సంకేతాలు అందుబాటులోకి తీసుకువచ్చి సమాచార వ్యవస్థను త్వరగా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని గ్రామ వాలంటీర్లతోపాటు ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

పలు గ్రామాల్లో వికసిత భారత సంకల్ప యాత్ర కార్యక్రమం

విశాలాంధ్ర - వి.మాడుగుల : మాడుగుల మండలం గోటివాడ అగ్రహారం, చింతలూరు గ్రామ పంచాయతీలలో వికసిత భారత సంకల్ప యాత్ర కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం అన్ని శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ పథకంల గురించి ప్రజలకు విస్తృ తంగా అవగాహన కల్పించారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మీనాకుమారి, సర్పంచ్ నందారపు మంగమ్మ, ఎంపిటిసి ఆర్లి మాధవి, డిఎల్‌డిఒ ముప్పల ఉదయశ్రీ, తహశీల్దార్ పివి.రత్నం, వ్యవసాయాధికారి ఎం.వాసుదేవరావు, అంగన్వాడీ సిడిపిఒ శ్రీదేవి, ఏపిఎం సిహెచ్.అప్పలనరసమ్మ, మెడికల్ ఆఫీసర్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

19వ డబ్ల్యు కేఐ ఇంటర్నేషనల్ కరాటి ఛాంపియన్ షిప్ లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - ఆనందపురం : వీళ్లు పిల్లల కాదు చిచ్చరపిడుగులు అన్నదానికి ఈ ఛాంపియన్ ల నే ఉదాహరణగా చెప్పవచ్చు 19వ డబ్ల్యు కేఐ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ వింగ్ షాటో ఖాన్ కరాటి విద్యార్థులు పలు విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పలు మెడల్ సాధించారు. అక్కయ్య పాలెం పోర్టు స్టేడియంలో జరిగిన 19 వ డబ్లు, కే.ఇ కరాటీ ఛాంపియన్షిప్లో ఆనందపురం వింగ్ షోటో ఖాన్ కోచ్ టి. సాయి కుమార్ ఆధ్వర్యంలో పాల్గొన్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఐదవ సంవత్సరం క్యాటగిరిలో టీ .సాత్విక్ ఆరవ సంవత్సరం క్యాటగిరిలో కుప్ప రేవంత్, తొమ్మిదవ సంవత్సరం కేటగిరిలో కోరాడ చక్రి ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. 12వ సంవత్సరం క్యాటగిరిలో జి దీక్షిత్ ఉత్తమ ప్రతిభ కనబరిచి సిల్వర్ పతకం సాధించారు. విద్యార్థులు కరాటీ పోటీలలో పథకాల సాదించడంతో కోచ్ సాయికుమార్ విద్యార్థి తల్లిదండ్రులు కోరాడ శ్రీనివాసరావు కుప్ప రాజశేఖర్, రామలక్ష్మి ముడసల శ్రీనివాసరావు గ్రామస్తులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

పవన్‌తో టీడీపీ నేతలు భేటీ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో విశాఖలో టిడిపి నేతలు శనివారం ఉదయం నోవటల్‌లో భేటీ అయ్యారు. విశాఖలో తాజా రాజకీయాలపై వీరు చర్చించారు. వీరితో పాటు బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కూడా పవన్ కళ్యాణ్ కలిశారు. విశాఖలో వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, భూకబ్జాలు తోపాటు ఫిషింగ్ హార్బర్ లో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో మత్స్యకారులకు పవన్ కళ్యాణ్ సహాయం చేయడంపై కూడా చర్చించారు. విశాఖకు వైసీపీ ప్రభుత్వం రాజధాని తరలింపు పై జనసేన, టిడిపి సంయుక్తంగా అనుసరించాల్సిన పోరాటంపై చర్చించినట్లు సమాచారం. ఇరు పార్టీల సమన్వయ కమిటీలు ఏర్పాటుతో పాటు రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లు తెలిసింది. పవన్ కళ్యాణ్ కలిసిన వారిలో టిడిపి జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, వేపాడ చిరంజీవి , భీమిలి టిడిపి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు తో పాటు తదితరులు కలిశారు.

ఉత్తరాంధ్ర పై ఇప్పుడే శ్రద్ధ వచ్చిందా : టీడీపీ నేత పట్టాభి ప్రశ్న...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఉత్తరాంధ్ర పై ఏ రోజైనా జగన్ రెడ్డి సమీక్ష చేశారా అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ ప్రశ్నించారు. శనివారం ఉదయం విశాఖపట్నం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ రోజు సచివాలయం ముఖం చూడని జగన్మోహన్ రెడ్డి విశాఖ లో కూర్చుని ఉత్తరాంధ్ర అభివృద్ధి మీద సమీక్ష చేస్తారా అని ప్రశ్నించారు. ముఖ్య మంత్రి ఒక్కరోజు పని చేశాడా అని, ఏ రోజైనా ఒక్క మంత్రి కనిపించలేదని, అలిబాబా నలభై దొంగలు లాగ ఈ దొంగల ముఠా మంత్రులు పేషీ లో కూర్చోరు కానీ విశాఖ లో మిలినియం టవర్స్ కావలిసి వచ్చాయా అని మండిపడ్డారు. ఈ ముఖ్య మంత్రి సచివాలయంకు వచ్చే తేదీలు చెప్పాలని ప్రశ్నించారు. ఈయన గారి సమీక్షలు చేస్తారుట అని వ్యంగ్యంగా అన్నారు. నాలుగున్నారేళ్లగా విశాఖ సమస్యలు పై సమీక్ష నిర్వహించారా, విశాఖ స్టీల్ ప్లాంట్ మీద సమీక్ష జరిపారా , ఏ రోజు స్టీల్ ప్లాంట్ మీద మాట్లాడని ఈ సీఎం ఈ రోజు సమీక్ష జరుపుతావా అని ప్రశ్నించారు.ఇక్కడ నీ మంత్రులు, నీ అనుచరులు దోచుకున్న అంశాలు సమీక్ష జరపడానికి వస్తున్నారా, నాలుగున్నారేళ్ళగా ఉత్తరాంధ్ర మీద సమీక్ష జరపలేదని, వంశధారా, గొట్టా బైరెజి మీద కనీసం చెల్లింపు లేదని, ఉత్తరాంధ్ర మీద ఒక్కరోజు మాట్లాడలేదు కానీ ఈ వెనుకబడిన ప్రాంతాలు మీద ఏ సమీక్ష జరపలేదన్నారు.

సిహెచ్ నాగపురంలో వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమం

విశాలాంధ్ర - గొలుగొండ : గొలుగొండ సిహెచ్ నాగపురం గ్రామంలో ఏపీ జగన్ కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ సర్పంచ్ రఘురాం శనివారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా లెక్కల సత్యనారాయణ వైసీపీ పార్టీ నాయకులు గ్రామంలో ఇంటి ఇంటికి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో పేద ప్రజలు పడుతున్న కష్టాలను కళ్లారా చూసి అధికారులకు వచ్చిన అనంతరం వివిధ సంక్షేమ పథకాలు రూపంలో పేద ప్రజలను ఆదుకుంటున్నారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇటువంటి పథకాలు ఏమైనా వచ్చాయా అంటూ ప్రజలను ప్రశ్నించారు దీంతో మహిళలు జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు వల్ల తాము ఎక్కడ అప్పులు చేయకుండా జీవనం సాగిస్తున్నామని ఆరోగ్య శ్రీ వల్ల అనేక రోగాల నుండి బయటపడ్డామని ఇదంతా జగన్మోహన్ రెడ్డి దయ అంటూ మహిళలందరూ ముక్తకంఠంతో చెప్పారు మళ్లీ అధికారంలోకి జగన్మోహన్ రెడ్డి రావాలని మహిళలందరూ కోరుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ సర్పంచ్ రఘురాము ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పుత్తడి గైరం పేటలో తిరుపతి దేవస్థానం వాస్తు శ్రీ జ్యోతిర్మే

విశాలాంధ్ర - గొలుగొండ : గొలుగొండ మండలం పుత్తడి గైరం పేట గ్రామానికి కార్తీక మాసం పౌర్ణానికి ముందు రోజు తిరుపతి దేవస్థానం వాస్తు శ్రీ జ్యోతిర్మే గ్రామానికి రావడం జరిగింది జరగడం ఎంతో ఆనందంగా ఉందని సర్పంచ్ పత్తి రమణ అన్నారు ముందుగా వినాయకుడు గుడి మరియు తలుపులమ్మ తల్లి ఆలయం అదేవిధంగా రామాలయాన్ని జ్యోతిర్మే సందర్శించి రామాలయంలో అమ్మవారు ప్రవచనాలు గ్రామస్తులకు తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పత్తి రమణ తో పాటు గ్రామ ప్రజలు కార్తీక మాసం భక్తులందరూ హాజరై జ్యోతిర్మై అమ్మవారు ఆశీస్సులు అందరూ పొందారు అనంతరం పాకలపాడు పంతులు బాబు ఆశ్రమాన్ని సందర్శించారు ఈ కార్యక్రమంలో పాకలపాడు సర్పంచ్ రాజాన పద్మావతి భర్త అప్పలనాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

విజయవంతంగా సాగిన విరాట్ హిందూ సమ్మేళనం

విశాలాంధ్ర - చోడవరం : సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యదర్శి దండుపాటి సన్యాసిరావు, ముఖ్య ప్రచారక్ రేజేటి నరసింహాచార్యులు ఆధ్వర్యంలో చోడవరం లో విరాట్ హిందూ సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. హిందూ ధర్మాన్ని రక్షించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, హిందువుగా పుట్టినందుకు గర్విస్తూ, హిందువుగానే జీవించాలని ఆర్.ఎస్.ఎస్. ఆల్ ఇండియా జాయింట్ ఆర్గనైజర్, హిందూ ధర్మం కోసం అనితర సేవలందిస్తున్న ఆదర భాగయ్య తెలిపారు. ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాల వైపు ప్రపంచం చూస్తూ వుంటే, అవి పుట్టిన భరత దేశ పౌరులుగా జీవిస్తున్న మనం ఆధునిక పోకడలతో, ఇతర మతాల వైపు చూడరాదని, వాటి విష సంస్కృతి కారణంగా మానవీయ జీవన విలువలు దెబ్బ తింటాయి అని ప్రముఖ వక్తలు తెలియజేశారు. ముందుగా వేంకటేశ్వరుని గుడి వద్ద నుండి ప్రారంభమైన విరాట్ హిందూ ర్యాలీ కొత్తూరు శివాలయం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో శేమునాపల్లి నుండి శారదానంద స్వామి, వామన మహారాజ్ (ఇస్కాన్, చుక్కపల్లి), వెంకట రమణ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఇందిర దేవి, ఆర్.పరశురామ్ (జి.జె.పురం), సమరసత సేవా ఫౌండేషన్ ఉత్తరాంధ్ర ప్రచారక్ ఆదారి గంగాధర్, జిల్లా సంయోజక్ చంద్ర మాల కొండయ్య, సహ యోజక్ పాకలపాటి అరవింద్ రాజు, విభాగ సంయోజక్ గరిమెళ్ల రాధాకృష్ణ పాల్గొన్నారు.

పట్టాల పంపిణీని పారదర్శకంగా అమలు చేస్తున్న ప్రభుత్వం వైకాపా

ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు బాలయ్య

విశాలాంధ్ర - చింతపల్లి : పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్న ప్రభుత్వం వైకాపా అని ఇటువంటి ప్రభు త్వాన్ని మరో మారు ఆశీర్వదించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్యలు అన్నారు. మండలంలోని గొందిపాకలు పంచా యతీ బద్దిమెట్ట గ్రామంలో పట్టా పంపిణీ కార్యక్రమాన్ని ఆ పంచాయతీ సర్పంచ్ సాగిన వరలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు తాంబేలి మోహన్ రావు ల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు అర్హులైన రైతులకు ఆర్ఓఎఫ్ఆర్, డి పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ, ఏ ప్రభుత్వంలో జరగని విధంగా ప్రస్తుత ప్రభుత్వంలో పట్టాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ వారి సంక్షేమమే ధ్యేయంగా నేడు ఆర్ వో ఎఫ్ ఆర్, డి ఫారం పట్టాలు అందించడం గాని, రీ సర్వే ద్వారా ప్రతి రైతుకు లబ్ది చేకూర్చే రీతిగా వైకాపా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కనుక 2024 ఎన్నికలకు వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ గిడ్డి రాజ్ కుమార్, పెదబరడ ఎంపీటీసీ సభ్యుడు పొట్టిక లోవరాజు, వీఆర్వో కృష్ణారావు, సర్వేయర్, వీఆర్ఏ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు

ఆనందపురం శివాలయం వద్ద బారీ దీపోత్సవం

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం శివాలయం ఆలయం సమీపంలో బ్రహ్మాకుమారి ఆధ్వర్యంలో ఈశ్వర దీపోత్సవ కార్య క్రమం ఈనెల 26 ,27 తేదీలలో నిర్వహించబడునని బ్రహ్మాకుమారి సంధ్య పుష్ప తెలిపారు. కార్తిక సో మాసాన్ని పురస్కరించుకుని ఆదివారము, సోమ వారము భారీ దీపోత్స కార్యక్రమం సాయంత్రం ఐదు గంటల నుండి 9 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు పాల్గొని ఈశ్వరి కృప పొందాలని కోరారు.